# క్రైస్తవుని యొక్క తీర్పునందలి వివిధ వ్యత్యాసములు

## The Variables in a Christian's Judgment

**పాఠ్యోద్దేశము** : ఉపమానమునందలి తలాంతులు మరియు మీనాలు వేటికి గురుతుగానున్నవో గుర్తించుట మరియు దేనిని ఆధారము చేసుకొని అవి క్రైస్తవులకు ఇయ్యబడునో అర్థము చేసుకొనుట. క్రైస్తవుని యొక్క తీర్పునందు దేవుడు ఉపయోగించు మూడు కారణములను గుర్తించుట.

**లేఖన భాగము** : మత్తయి 25:14-30.

### ఉపమానము చదువుట కొరకైన చారిత్రక విశ్లేషణ

**స్థలము** : యెరూషలేమునందలి దేవాలయమునందు, మత్తయి 24:1, 26:1-5.

**సందర్భము** : యెరూషలేము నందు మరియు దాని చుట్టుప్రక్కల తీర్పు దినమును గూర్చి సాధారణమైన పాఠములు యేసు బోధించు చుండిన సందర్భము.

**సమయము** : యేసు సిలువ వేయబడుటకు ముందు, చివరి పస్కా పండుగకు ముందు జరుగు పులియని రొట్టెల పండుగ.

**శ్రోతలు** : సాధారణమైన యూదులు మరియు యూదా మతప్రవిష్టులు.అయితే, యేసు తన అపొస్తులుల కొరకైన పాఠశాలను ముగించుచూ వుండెనని మనము అర్థము చేసుకొందుము. మరిన్ని ఆయన బోధలు పరిశుద్ధాత్మ సహాయముతో సువార్తల రచయితలచే తరువాత నమోదుచేయబడెను. అందుచేత, ఆయన మత్తయిని మరియు యోహానును తీర్పును గూర్చిన ఆయన సమాచార మునకు పరిచయము చేసెను. యేసు పరిసయ్యుల యొక్కయు మరియు మిగిలిన వర్గముల యొక్క ఉనికిని యెరిగియుండెను. ఆయనను గూర్చి తమ హృదయమును మార్చుకొనకపోయిన ట్లయితే, తీర్పు యొక్క మరొక భాగము శిక్షించుటైయున్నది. ఆయనే మెస్సియా అని నమ్మిన అనేకులు చేరి వచ్చిరి. ఆయన వాగ్దానము చేసిన రెండవ రాకడకు ముందు వారు ఎదుర్కొను శోధనల యందు వారిని ఆయన బలపరచెను. (పరోషియా-గ్రీకు, parousia, రెండవరాకడ).

యేసు తన్ను చంపుమని నిర్ణయించు నట్లు రోమనులను అడుగు వరకు రెచ్చ గొట్టబడిన కయప, ప్రధాన యాజకుడు మరియు అతని రాజకీయ సహచరులు అక్కడ వుండిరి. తీర్పును గూర్చిన ఆయన బోధలు యూదా నాయకులను దోషులని చెప్పునట్లు జన సమూహమునకు అనిపించెను. ఆత్మ సంబంధమైన లోకము నందు విశ్వాసము వుంచరని చెప్పుకొనుచు నప్పటికీ ఈ సద్దూకయులు యేసును చంపునట్లు నిర్ణయించిరి.

**లక్ష్యము** : తీర్పు దినమునందు మన గృహనిర్వాహకత్వమును గూర్చిన మూడు వైవిధ్యములపై ఆయన నిర్ణయమును ఎట్లు ఆధారము చేసుకొనునో చూపించుట. ఒకటి, మన స్వంత తలాంతులు మరియు సామర్థ్య ములు, రెండు, గృహనిర్వాహకునిగా వుండుటకు దేవుడు మనకు యేమి ఇచ్చెను. మూడు, ఆయన రాజ్యము కొరకు మరియు మహిమ కొరకు మనం సంపాదించిన లాభము.

**లేఖనము** : లూకా 19:11-27.

### ఉపమానము చదువుట కొరకైన చారిత్రక విశ్లేషణ

**స్థలము** : యెరికో, లూకా 19:1.

**సందర్భము** : యెరూషలేమునకు గత మూడున్నర సంవత్సరముల నుండి యేసు అనేక ప్రయాణములు చేసెను, వాటిని మనము సువార్త దండ యాత్రలు అని పిలుచుచున్నాము. ఆయనను వెంబడించుచున్నగొప్ప జనసమూహములు రాబోవు పెంతెకొస్తు పండుగనాడు ఆయన దేవుని రాజ్యమును స్థాపించునని భావించునట్లు అగుపడుచున్నది, లూకా 19:11.

**సమయము** : యేసు సిలువ వేయబడుటకు ముందు చివరి పస్కాముందు వచ్చు పులియని రొట్టెల పండుగ.

**శ్రోతలు** : సాధారణమైన శ్రోతలు. మత్తయి 25:14-30 వ॥ యందు శ్రోతలను చూడుము.

**లక్ష్యము** : యేసు ఎందుకు ఈ ఉపమానము చెప్పెనో లూకా స్పష్టముగా మనకు తెలియజేసెను. “దేవునిరాజ్యము వెంటనే అగుపడునని వారు తలంచుట వలనను, ఆయన మరియొక ఉపమానము చెప్పెను” లూకా 19:11 వచనము. యేసు తాను వెళ్ళిపోయి మరియు తిరిగి వత్తునని వారు అర్థము చేసుకొనవలెనని కోరు కొనెను. ఈ రెంటి మధ్యకాలంలో ఆయన రాజ్యములో సంపాద్యమును సంపాదించు చొరవ వారి యొక్క చేతులలో వున్నది.

యేసు రెండవ లక్ష్యము కూడా కలిగియుండెను. నేడు, సమస్త మానవాళిని మరియు ఈ లోకమును సృష్టించుట కొరకైన దేవుని యొక్క సంకల్పమును నెరవేర్చునట్లు యేసు సమస్త శక్తిని మరియు అధికారమును కలిగివుండెను. భూమిపైనున్న అనేకులు ఆయన యొక్క రాజరికమును తిరస్కరించిరి అయితే అది అంత ప్రాము ఖ్యమైనదికాదు. ఆయన ఇప్పుడును రాజైయున్నాడు మరియు వారు ఈ సత్యమును ఆయన తిరిగి వచ్చునప్పుడు అర్థము చేసుకొందురు. అది ఆయన రెండవ రాకడయై యుండెను. 27వ వచనము చూడుము.

## ఉపోద్ఘాతము

ముందు పాఠమునందు మనము తీర్పును గూర్చి మరియు చెడ్డవారి కొరకైన అంత్యశిక్ష దేవునికి చెందునని మనము నేర్చుకొంటిమి. తీర్పుదినము చెడ్డ ప్రజల కొరకైన దినము మాత్రమేకాదు, గాని అంతకు మించినదైయున్నది. అది విశ్వాసము గల క్రైస్తవులు బహుమానము నొందుట కొరకైన సమయమై వుండును. ఈ పాఠము నందు తీర్పు దేవునికి ఎందుకు చెందునో మరొక హేతువును చూపించవలెనని యుంటిని. తీర్పును గూర్చి మరింత సంపూర్ణమైన అవగాహనను కలిగియున్న క్రైస్తవుడు ఆదినము కొరకు అతడు లేదా ఆమె మెరుగైన రీతిలో సిద్ధపడును. బహుమతినొందు విశ్వాసులైన గృహనిర్వాహకులు మరియు శిక్షింపబడినవారు అను కేవలము రెండు గుంపులు వుండునని జ్ఞప్తించుకోవలసిన ప్రాముఖ్యము గల అంశమైయున్నది. శిక్షింపబడినవారు చెడ్డ గృహనిర్వాహకులైయున్నారు. మరియు వారు గృహనిర్వాహ కత్వమును ఎన్నడు అంగీకరించని వారైయున్నారు. ఈ పాఠములోనికి ప్రవేశించుటకు ముందు పాఠము యొక్క ఉద్దేశమును జాగ్రత్తగా చదువుము, అది మన పాఠ్యాంశము నందలి ఈ రెండు ఉపమానములతో సంబంధము కలిగియున్నది.

## పాఠము

ప్రతి ఒక్క గృహనిర్వాహకుని యొక్క తీర్పును లెక్కించుట కొరకు దేవుడు వివిధ ప్రాథమికమైన అంశములను ఉపయోగించును. ఈ ప్రాథమిక మైన అంశములు వైవిధ్యభరితమైయున్నవి. అవి, ప్రతి క్రైస్తవునకు వేరువేరైయున్నవి. మన తీర్పరి మానవుల కంటె ఉన్నతమైన జ్ఞానయుక్తుడైయున్నాడు మరియు శ్రేష్టమైన శీలమును కలిగి యున్నాడు అనుటకు ఇది మరొక కారణమైయున్నది. మనకు అత్యంత సంక్లిష్టమైన సూత్రమును ఆధారము చేసుకొని తీర్పు వుండును.

ఉదాహరణకు, దేవుడు తన గృహనిర్వాహకులకు బహుమానము ప్రధానము చేయుటకు మరియు శిక్షించుటకు ఉపయోగించు ఒక సమీకరణము. సొంత సామర్థ్యము + తలాంతు = సంపాద్యము (OA+T=G)గా గుర్తించ బడును. OA అనగా "సొంతసామర్థ్యము," T అనగా "తలాంతులు" మరియు G అనగా "సంపాద్యము." ఉపమానముల యందు ప్రతి ఒక్కరు కనీసము ఒక తలాంతు లేదా మీనా సంపాదించుటకు సరిపడు సామర్థ్యమును కలిగి యున్నారు అని గమనింపుము. అదే విధముగా అన్ని సందర్భములలో సంపాద్యము ఆవశ్యకమై యున్నదని కూడా గమనింపుము. కేటాయించబడిన అదే తలాంతును లేదా మీనాను తిరిగివచ్చుట సరిపోదు.

*అప్పుడు అయిదు తలాంతులు తీసికొనినవాడు మరి అయిదు తలాంతులు తెచ్చి - అయ్యా, నీవు నాకు అయిదు తలాంతులప్పగించితివే అవియుగాక మరి అయిదు తలాంతులు సంపాదించితినని చెప్పెను. మత్తయి 25:15,20.*

ఇప్పుడు, మనము సాధ్యమైనంతమట్టుకు పనిచేయు వారిగా నుందుము, అట్లు చేసిన మనము ఆ దినమునందు తీర్పుకొరకైన మన ఆధారములను అర్థము చేసు కొందుము. క్రైస్తవ గృహనిర్వాహక్వమునకు ఉపమానమునందు ఉపయోగించిన పదములను మనము అన్వ యించుకొందము. సొంత సామర్థ్యము అనగా అర్థము యేమిటో గ్రహించుటలో ఎటువంటి సమస్యను మనము కలిగియుండము. కొందరు తాము సామర్థ్యము కలిగియున్నారను దానిని ఖండింతురు. యేసు అంగీకరింపడు మరియు ఆయన తీర్పునందు మన సొంత సామర్థ్యములకు లెక్క అప్పగించవలసిన వారమైయున్నామని వెల్లడిచేయును. సామర్థ్యము మన జీవితమునందలి ఒక పాత్రయై యున్నది. ఉదాహరణకు, భర్త మరియు భార్య దేవుని నిత్య రాజ్యము కొరకు పిల్లలను కని మరియు పెంచునట్లు దేవుడు అనుగ్రహించు సామర్థ్యమును కలిగి యున్నారు. మరొక వ్యక్తి ధనమును సంపాదించు సామర్థ్యమును కలిగియుండ వచ్చును. కొందరు క్రైస్తవులు బహిరంగముగా మాట్లాడగలరు, మరికొందరు బోధించు సామర్థ్యమును కలిగియుందురు, ఈ పట్టిక అంతములేనిది.

"తలాంతు" అను పదమును మనము సాధారణముగా ఉపయోగించుట వలన ఉపమానమునందలి తలాంతులు మరియు మీనా కొన్నిసార్లు మనలోవున్న సహజ సామర్థ్యములుగా గుర్తించబడును. నాటకశాల యందు, తలాంతు ఒకనిలో వున్నసహజ లేదా నేర్చుకొనిన సామర్థ్యముగా పేర్కొన బడును. యేసు ఉపమానము నందలి తలాంతు యొక్క అర్థము ఇదికాదు.

దాసుల యొక్క సొంత సామర్థ్యములపై ఆధారముచేసుకొని ఎట్లు తలాంతులు కేటాయించబడెనో గమనింపుము. మత్తయి 25:15 చూడుము. అప్పుడు తలాంతులు వేటికి గురుతుగానున్నవి? అది దాసుల యొక్క సామర్థ్యముతో ముడిపడియున్నప్పుడు యజమానుని కొరకై సంపాద్యమును సంపాదించుటకు అవసరమైనదైయున్నది, అనునది శీఘ్రమైన సమాధానమై యున్నది. ఆత్మసంబంధమైన అన్వయింపునందు, దేవుడు రాజ్యకుమారులను మరియు కుమార్తెలను కోరుకొనుచుండగా, అట్టి పిల్లలను ఆయనకు తీసుకొని వచ్చుటకు సహాయము

చేయునట్లు తలాంతులను ఆయన ప్రతి క్రైస్తవునికి కేటాయించునని మనము నిర్ణయమునకు రాగలము. మనము సరియైన రీతిలో మన సొంత సామర్థ్యములతో దేవుడు అనుగ్రహించిన వాటిని మనము పని చేయుటకు మిళితము చేయవలెను.

తలాంతులు యేమైయున్నవనగా దేవుని రాజ్యమును సంఖ్యలోను మరియు నాణ్యతలోను విస్తరించుటైయున్నది. ఇట్టి విస్తరణను అవి మాత్రమే కలుగజేయవు, కాని తలాంతులతో కూడిన సొంతసామర్థ్యములు దేవుని కోరికను తీర్చును. తలాంతులు దేవుని యొద్ద నుండి వచ్చును మరియు ఆయన రాజ్యము కొరకు సంపాద్యమును తీసుకొనివచ్చుటకు ఉపయోగించబడును. అందుచేత తలాంతులు దేవునివాక్యమునకు గురుతుగానున్నవి అవియేమిటనగా, (1) నిజ జీవితమును గూర్చి మన చేతులలోవున్న సత్యము దేవుని కొరకు ఫలములు ఫలించును (1 కొరింథీ. 2:9) (2) "క్రీస్తునందు" అను పరిధిని దేవుడు క్రైస్తవుల కొరకు ప్రేమనుబట్టి మరియు క్రీస్తు యొక్క పనినిబట్టి యేర్పరచెను, ఆ పరిధి పరలోకము వరకు "సరిహద్దులు తెరచిన" పరిధియైయున్నది (ఎఫెసీ. 2:6; హెబ్రీ 9:23) (3) పరిశుద్ధాత్మునితో మన సహవాసము - మన "లోపల వుండి బైటకు" ప్రోత్సహించువాడు (ఎఫెసీ. 3:16) (4) క్రీస్తు శరీరముగా పని చేయుచున్న సంఘము సముచితమైన స్థానము (niche)ను కలుగజేయును అందు మన పని ఇతరులతో కలిసి (blend) దేవునిని మహిమ పరతుము. (1 కొరింథీ.12:18-20). మన సొంత సామర్థ్యమును బట్టి దేవుని ద్వారా "ఇవ్వబడిన సంగతుల" (సామర్థ్య ములు)లో సభ్యత్వమను మరొక వరము కలసి యున్నది.

వాస్తవమునకు, యేసు ఉపమానమునందలి తలాంతులు మహిమ కొరకు ఎక్కువ బిడ్డలను తీసుకొనివచ్చుటకు దేవుడు క్రైస్తవులకు ఇచ్చునవేవైనను కావచ్చును. (హెబ్రీ. 2:10). క్రైస్తవుడు మాట్లాడగల సామర్థ్యమును మరియు పదాలను అర్థము చేసుకొనుటకు విద్యను కలిగివుండ వచ్చును. ఇంతటితో ఇది సరిపోదు. దేవుడు అతనికి లేదా ఆమెకు సువార్త ప్రకటించు మరియు బోధించుటకు సందేశమును ఇయ్యవలెను. మన పరిశుద్ధత కొరకు "క్రీస్తునందు" అను ఒక నూతన పరిధి సువార్తికులకు మరియు బోధకులకు ఇచ్చువాడు దేవుడైయున్నాడు మరియు యేసునామము నందు ఇతరులకు దానిని మనము అందించునట్లు ఆయనకోరుచున్నాడు. నూతనజన్మ తలాంతులలో ఒక భాగమైయున్నది, ఎందుచేతననగా, క్రైస్తవులు, "అక్రమమైన జీవితాలు" జీవించుచున్న ప్రజలకు అందించునదై యున్నది. మార్కు 16:15-18 చూడుము.

మంచి, చెడుల జ్ఞానము "తమలో కలిగివుండు హృదయ సంబంధమైన కోర్టు"తో కలసి పనిచేయుచున్న తమ యొక్క జ్ఞాపక శక్తి మరియు మనస్సాక్షి యందు వారు పరిపక్వత చెందిన స్థానమునకు వచ్చిన తరువాత ప్రతి మానవుడు "అక్రమము చేసిన జీవితమును" కలిగియుండును. ఆది. 3:22; రోమా 2:14,15 3:23 చూడుము. దోషారోపణ గల మనస్సాక్షిని గలిగివున్న వ్యక్తి పాపము చేసిన వ్యక్తియైయున్నాడు మరియు ఆ పాపమునుండి అతనిని లేదా ఆమెను విముక్తి చేయుటకు యేసు రక్తము ఆవశ్యకమైయున్నది. హెబ్రీ. 9:9, 10:1,2 చూడుము. దోషము మనలను నీతిమంతులుగా దృష్టించ కుండా చేయును. మనము నీతిమంతులుగా వుండవలెనను సహజకోరికను కలిగి యున్నాము మరియు ఆకలి దప్పిక కొరకు మనము కలిగివున్న అదే "సహజకోరిక స్థాయిలో" ఇది వుండును, దోషారోపణ మన జీవితాలను పాప భరితం చేసెను. మత్తయి 5:5,10 చూడుము.

ఉపమానములయందు దాసుల యొక్క సొంత సామర్థ్యమును ఆధారము చేసుకొని వివిధ మొత్తములైన తలాంతులు లేదా మీనాలు ఎట్లు కేటాయించబడెనో గమనింపుము. క్రైస్తవులు క్రీస్తునకు మరియు దేవునికి దాసులు (రోమా 6:22; 1 కొరింథీ. 7:22, 23). దేవుడు ఒకని కంటె మరొక సభ్యునికి ఎక్కువ వాక్యము ఇచ్చునా? తలాంతు నిచ్చునా? అవును, అదే రీతిగానిచ్చును. ఒకే రీతిగానున్నది అయితే ఐదు తలాంతులు సంపాదించుటకు అతడు లేదా ఆమె సరిపడు సొంత సామర్థ్యమును కలిగియుండవలెను. బోధించుటకు వారి యొక్క "సొంత సామర్థ్యము"ను ఊహించు దము. ఇంకను చూచిన, వారు తమ్మును తాము తర్ఫీదు చేసుకొనిరి మరియు అదే సమయంలో ఆత్మీయముగా వృద్ధిచెందిరి. అప్పుడు దేవుడు వాక్యమును దానితో చేర్చును. వారు మరింత ఎక్కువ దేవుని వాక్యమును కలిగివుందురు ఎందుచేతననగా వారు జ్ఞానయుక్తముగా మరియు ఆత్మీయముగా రెంటియందు దానిని అర్థము చేసుకొన గలిగియుండిరి (2 కొరింథీ. 3:18). వారు ఇతరులకు దేవుని వాక్యము నుండి ఎక్కువ ఆశీర్వాదములను అందించగల సమర్థులు, ఎందుచేతననగా వారు మరింత సమర్థవంతముగా సంభాషింతురు మరియు క్రీస్తు యొక్క మహిమను మరింతగా వారు ప్రసరింపజేతురు. క్లుప్తముగా, ఒక్క తలాంతుగల వానికంటే వారు మెరుగైన ఉప్పు మరియు వెలుగుగానున్నారు (మత్తయి 5:13-16).

మరొక వ్యక్తి యొక్క సొంత సామర్థ్యము బాగుగా మాట్లాడుట. అతడు లేదా ఆమె యేమి మాట్లాడును? ఒకవేళ దేవుడు అతడు లేదా ఆమె యొక్క "సొంత సామర్థ్యము"ను బట్టి ఐదు తలాంతులు ఒక క్రైస్తవునికి ఇచ్చినట్లయితే వారి యొక్క సొంత సామర్థ్యముతో అతనికి లేదా ఆమెకు దేవుడు కేటాయించిన తలాంతులతో కలిపి వారు సంపాద్యము సాధింతురు. ఈ వ్యక్తి యొక్క తీర్పు సూత్రము ఈ విధముగా నుండును, సొంత సామర్థ్యము + తలాంతు = సంపాద్యము (OA + T = G). దేవుడు మాత్రమే మనలో ప్రతివాని కొరకు ఈ సమీకరణను తయారుచేయు సమాచారమును మరియు స్వభావమును కలిగియున్నాడు. సంఖ్యలోను లేదా నాణ్యతలోను సంపాద్యము లేకపోయినట్లయిన మనపై దేవుడు కృప చూపును గాక! మనముకృపను చూపించినపుడు మాత్రమే మనపట్ల కృప పనిచేయుటను ప్రారంభించును. (యాకోబు 2:12,13).

రెండు తలాంతులను పొందిన క్రైస్తవులను గూర్చి మనము పరిశీలించుదము. మరల వారి యొక్క సొంత సామర్థ్యములపై ఆధారపడి వారికి అవి అనుగ్రహించబడెను. వారి యొక్క సంగతినిబట్టి చూచిన వారియొక్క సామర్థ్యమును బట్టి ధనమును సంపాదించుటను కలిగివున్నారని మనము భావించుదము. ధనము మాత్రమే ఒంటరిగా రాజ్యము వృద్ధిచెందునట్లు చెయ్యదు. దేవుడు కొంత సహాయము చెయ్యవలెను. ఉపమానము నందలి తలాంతులలో ఏదో కొంతవున్నదని జ్ఞప్తినుంచు కొనుము. ధనమును సంపాదించు సామర్థ్యము గల క్రైస్తవుడు సువార్త ప్రకటించు శరీరమను సంఘములో పని చేయవలసిన అవసరతయున్నది. దేవుడు క్రీస్తు సంఘము నందు అతనికి లేదా ఆమెకు సభ్యత్వమును కేటాయించుచున్నాడు, అందు వారు తమ సామర్థ్యమును ఉపయోగించి ధనము సంపాదించవలెను (రోమా 12:8). ధనమును సంపాదించు సామర్థ్యముగల వ్యక్తి దానియందు సంపాద్యమును సంపాదించకూడదు. అయితే అతడు లేదా ఆమె యొక్క ధనమును ఉపయోగించి క్రీస్తు శరీరముతో కలసి దేవుని రాజ్యము కొరకు సంపాద్యమును తీసుకొని రావలెను.

సామర్థ్యములు, తలాంతులు మరియు సంపాద్యము నిరంతరము మారుచు నుండును-అవి వైవిద్యభరితములై యున్నవి. ఇది ఒకసారి చేతికి ఇచ్చి విడచి పెట్టునది కాదు. ఇది ఒకని క్రైస్తవ జీవితమునందు యే స్థానము నందైనను లెక్కించబడును. అయితే ఈ మూడు సంగతులను లెక్కించటము తీర్పు దినము నందు దేవునిచే లెక్కించబడును. పూర్వము ఒక సామెత కలదు, "నీవు నీయొక్క సామర్థ్యములను ఉపయోగించకపోయినట్లయిన, నీవు వాటిని కోల్పోవుదువు," ఇది ముసలమ్మ ముచ్చటి కాదు. ఇది జీవనియమమైయున్నది.

> *కలిగిన ప్రతివానికి ఇయ్యబడును, లేనివానియొద్ద నుండి వానికి కలిగినది తీసివేయ బడునని మీతో చెప్పుచున్నాను.* *లూకా 19:26.*

తీర్పు, తలాంతులు మరియు సంపాద్యము దేవునికి చెందును. క్రైస్తవులు తమ సొంత సామర్థ్యమును కలిగియున్నారు. యేసు భూమిపైనున్న కొద్దికాలము తప్పించి, మానవపరిధిలో వున్న దేవుని యొక్క రాజ్యము కొరకై సంపాద్యమును కలుగజేయునట్లు దేవత్వమునందలి వ్యక్తులు కలుగజేసుకోలేదని స్పష్టమగుచున్నది. ఆయన ఈ మూడు రకములు ఎట్లు పనిచేయునో పేర్కొన్న తరువాత, వాటిని చేయునట్లు క్రైస్తవులకు ఆజ్ఞాపించెను. దేవునికి అనేకమంది కుమారులు కావలయును మరియు దేవుని యొక్క తలాంతులను ఆయనకు సంపాద్యమును తీసుకొనివచ్చుటకు పెట్టుబడిపెట్టని క్రైస్తవులకు దుఃఖము.

## చర్చ కొరకైన ప్రశ్నలు

1. దేవుని యొక్క గృహ నిర్వాహకులను తీర్పుతీర్చుట కొరకైన సమీకరణము యేమై యున్నది?
2. తలాంతులు వేటికి గురుతుగానున్నవి?
3. ఉపమానమునందు కొందరు వ్యక్తులు ఇతరులకంటే ఎక్కువ తలాంతులను ఎందుకు పొందిరి?
4. ఎట్లు ఒకనికి రెండు తలాంతులు మరియు మరొకనికి ఐదు తలాంతులు ఇవ్వ బడెనో తెలుపు ఒక ఉదాహరణను పేర్కొనుము?
5. ఎందుకు దేవుడు క్రైస్తవులకు ఒకదానికి గురుతుగానున్న తలాంతులను యిచ్చును?
6. దేవుని రాజ్యమును విస్తరింపజేయుటకు తలాంతులతో కూడిన మన సొంత సామర్థ్యము ఎట్లు అవసరమవునో వివరింపుము?
7. ఎటువంటి విధమైన గృహనిర్వాహకులు రక్షింపబడుదురు?
8. తలాంతుల పంపకము ఒక్కసారి ఇచ్చి ఆగిపోయే పంపకము ఎట్లు కాదో వివరింపుము?
9. ఆయన రాజ్యము కొరకు సంపాద్యమును తీసుకొనివచ్చుట కొరకైన దేవుని యొక్క హెచ్చరికను అతడు లేదా ఆమె అంగీకరించకపోయినట్లయితే క్రైస్తవుని యొక్క సొంత సామర్థ్యములకు యేమి సంభవించును?
10. తీర్పు ఎందుకు యేసుక్రీస్తునకు చెందును?